


సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 21 ఆగస్టు 2024

పేజీలు 8




APPSC
TGPSC
Group-2

## ఎగ్జామ్స్ జరుగుతాయి...
## మరి ఆప్షన్ 'ఏ' నా?....'బి'నా?

★ **DSC/TET GENERAL ENGLISH** ★ రైల్వేలో ఉద్యోగాలు






సూర్య



# APPSC TGPSC Group-2

# ఎగ్జామ్స్ జరుగుతాయి... మరి ఆప్షన్ 'ఏ' నా?....'బి'నా?

**ఎపిపిఎస్సీ చరిత్రలో గాని, టిఎస్‌పిఎస్‌సి చరిత్రలో గాని ఇచ్చిన నోటిఫికేషన్‌లకు పరీక్షలు పెట్టకుండా చుట్టేసినట్లుగా ఒక్క ఉదంతం కూడా లేదు, ఉండదు. భవిష్యత్తులో కూడా ఉండదు. పరీక్షలు పెట్టడం వాయిదాల పర్వంలో జరగవచ్చును గాని ఆలస్యంగానైనా తేదీలు ప్రకటించి పరీక్షలు పెట్టడం జరిగింది. ఉద్యోగాలు కూడా ఇవ్వడం జరిగింది.**

**ఇప్పుడు మనం కొన్ని వాస్తవాలు మాట్లాడుకుందాం.**

ఎ. ఎంతో పోరాటం చేస్తే గాని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నోటిఫికేషన్లు రావు, రాలేదు. దీనికి కారణం ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు. అయితే పోరాడంగా పోరాడంగా నోటిఫికేషన్లు వచ్చాయి. తెలంగాణాలో గ్రూప్–2 ఎగ్జాం వాయిదాల మీద వాయిదా పడుతూ వచ్చింది. ఇపుడు డిశెంబరు నెలకు జరుగుతుందనేది అధికార ప్రకటన. తెలంగాణా రాష్ట్రంలో గ్రూప్–2 పరీక్ష ఆలస్యం కావటానికి ఎన్నికలు జరిగి ప్రభుత్వాలు మారటం కూడా ఒక కారణం. ఇక ఎపిలో అయితే గత ప్రభుత్వం ప్రిలిమ్స్ పెట్టేసి మెయిన్స్‌కి 1:100 రేషియోలో సుమారు 92 వేల మందిని ఎంపిక చేసింది. ఇంతవరకూ మంచిదే.

బి) తెలంగాణా రాష్ట్రంలో గ్రూప్–2 పరీక్షలు డిశెంబరు నెలకి వెళ్ళడానికి కారణం డిఎస్సీ పరీక్షలు పెట్టాలా ? గ్రూప్–2 పరీక్షలు పెట్టాలా? అనే సంశయం బయలుదేరి చివరకు ఇటీవలే డిఎస్సీ పరీక్షలు పూర్తయి, ఇంకా గ్రూప్–2 జరగవలసి ఉంది. ఉద్యోగార్ధులు ప్రిపరేషన్‌లో రాత్రీపగలు కష్టపడుతున్నారు. కొందరు ఈ పరీక్షల ప్రిపరేషన్ నుండి పక్కకు జరిగి వేరే ఆప్షన్–బికి వెళ్ళిపోయారు. కారణం, విపరీతమయిన కాలహరణం జరగడం.

సి) ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా మెయిన్స్‌లో సైన్స్ & టెక్నాలజీని ప్రవేశపెట్టడం వలన గ్రూప్–2 మెయిన్స్ అభ్యర్ధుల కోరిక మేరకు వాయిదా పడింది. సైన్స్ & టెక్నాలజీ అనే సబ్జెక్ట్ కొత్తది కావడం వలన దానిని చదువుకోవడానికి, ఈ సబ్జెక్టులో విపరీతంగా కష్టపడాల్సి ఉన్నందున అభ్యర్ధుల కోరిక మేరకు మెయిన్స్ వాయిదా పడింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారింది. పరీక్ష వాయిదా పడింది, కాని మళ్ళీ పరీక్ష జరిగే తేదీలను ఇంతవరకు ఎపిపిఎస్సీ ప్రకటించలేదు. ఇదే ఉద్యోగార్ధులను కలవరపెడుతున్న విషయం. పరీక్ష వాయిదా వేయడం వరకు ఓకే. కానీ తేదీలు ప్రకటిస్తే ఒక టార్గెట్ అంటూ పెట్టుకొని చదువుకుంటాం కదా! అని అభ్యర్ధులు వాపోతున్నారు. దానికి మనకు కనపడుతున్న సమాధానం ప్రభుత్వం మారింది. కనుక ఇంకా ఈ రోజుకి నూతన ఛైర్మన్ నియామకం జరగలేదు. ఎపిపిఎస్సీ ప్రక్షాళన అంటూ ప్రభుత్వం ఆలస్యం చేస్తోంది. నూతన ఛైర్మన్‌ను నియమించడంలో జాప్యం లేకుండా చేసి వెంటనే తేదీలు ఇచ్చివేయవచ్చు కదా! అనేది మీతో పాటు నా ప్రశ్న కూడా ప్రభుత్వానికి వేయడం జరుగుతుంది. ఈ జాగు వల్ల ఉద్యోగార్ధుల్లో సహనం, ఓర్పు దెబ్బతింటున్నాయి. వారు ఎన్ని రోజులు ఎదురు చూడాలి? తేదీలు ఇచ్చేస్తే చదువుకుంటారు కదా! తేదీలపై సస్పెన్స్ ఎందుకు? విలువైన ఉద్యోగార్ధుల కాలాన్ని బలిపెట్టడం సబబు కాదు కదా! ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచించాలి.

డి) ఇక ఎస్సీ వర్గీకరణ విషయంలో ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేస్తాం అంటూ తెలంగాణ సిఎం చేసిన వ్యాఖ్యానం ఏ పరీక్షలకు? ఎగ్జాం జరగబోతున్న గ్రూప్–2 కినా లేక కాలెండర్ ప్రకారం రానున్న పరీక్షలకునా? అన్నది ఉద్యోగార్ధుల్లో గందరగోళం గురికావడానికి కారణం అయింది. ఇలా అయితే గ్రూప్–2 ఎగ్జాం మరింత లేటు అవుతుంది కదా? అన్న తీవ్ర నిరాశలో అభ్యర్ధులున్నారు. ఇంతటి నిరాశలో ప్రిపరేషన్ ఎక్కడిది? కనుక దీనిపై మళ్ళీ ప్రభుత్వమే దయచేసి క్లారిటీ ఇస్తే చాలా బాగుంటుంది, ఇవ్వాలి కూడా!


ఇక నేను గత పరిస్థితుల జోలికి వెళ్ళడం లేదు. మరి ఇప్పుడు ఏం చేద్దాం! ఒకటి, ప్రిపరేషన్‌ని కంటిన్యూ చేద్దామా? లేదా ఆప్షన్ బికి వెళ్ళి పోదామా? మళ్ళీ ఇందులో, ఇప్పటివరకు ప్రిపరేషన్ చేసాం కదా! చివరిలో వదిలి వెళితే ఎలా? అన్న ఆలోచన వస్తుంది. లేదూ!.... ప్రిపరేషన్‌లోనే ఉందాం అను కుంటే పరీక్షల తేదీలతో సంబంధం లేకుండా ప్రిపరేషన్ చేస్తూ పోవటమే చేయాలి. ఎస్... మేము చేయగలం...కంటిన్యూటీ ప్రిపరేషన్ చేయగలం అన్న ధృడ నిర్ణయం ఉంటే ఓకే. ఇదే ఫీల్డులో ఉందాము అనుకున్నా ఓకే. లేదూ, మావల్ల కాదూ అనుకుంటే, మనకు బతకడానికి ఏదో ఒక ఆప్షన్ ఉండదా? గవర్నమెంట్ ఉద్యోగంతోనే అందరూ బతుకుతున్నారా? లేదు కదా! కనుక ఏదో ఒక చిన్న, పెద్దా ప్రయివేటు జాబ్ చేసి బతకలేమా? మనపై మనకు కాన్ఫిడెన్స్ లేదా? అయితే, అయ్యో.... మనం అస్త్ర సన్యాసం చేసాం, అదే ప్రిపరేషన్‌ని కొనసాగించి ఉంటే వెనకా ముందో జాబ్ వచ్చి ఉండేదని మాత్రం ఆ తరువాత బాధ పడవద్దు. ఇందుకు సిద్ధమయితేనే ఆప్షన్ బికి వెళ్ళిపోదాం. ఛాయిస్ మనదే.

సూటిగా హిస్టరీ రఫీసార్‌గా, పాతికేళ్ళ కోచింగ్ అనుభవంతో చెపుతున్నా... ఏదో ఒక నిర్ణయం తీసుకోవలసిన సమయం ఆసన్నమయింది. అటా? ఇటా? ఎందు కంటే విలువైన కాలం క్షీణిస్తుంది. సంవత్సరాలకి సంవత్సరాలు వెళ్ళిపోతున్నాయి. కనుక ఒకవేళ పోటీ పరీక్షల రంగంలో ఉంటే రెండో ఆలోచన లేకుండా పరీక్ష జరిగే వరకూ (ఎన్ని కష్టాలనైనా ధైర్యంతో ఎదుర్కొని) గట్టి ప్రిపరేషన్ చేయటమే. లేదూ మనపై మనకు కాన్ఫిడెన్స్ తెచ్చుకొని ఆప్షన్ బికి వెళ్ళిపోవటమే. ఇది మనమే ఆలోచించుకోవాలి. మనమే నిర్ణయం తీసుకోవాలి. రేపు మన జీవితంలో జరిగే ప్రతి విషయానికి మనమే బాధ్యులం కాబట్టి. కష్టం అయినా నష్టం అయినా, సంతోషం అయినా, బాధ అయినా మనమే ఎదుర్కోవాలి. కనుక మనం ఎవరినీ నిందించకుండా, మన జీవితం మనకూ, మనలను నమ్ముకున్న వారికి ఎంతో విలువయినది కనుక నిర్ణయం మనమే తీసుకోవాలి. జీవితం మనది. ఎవరూ మన వెనకరారు. మనం ఏ నిర్ణయం తీసుకున్నా మనకు అంతా మంచే జరుగుతుంది అన్న బేస్‌తో వెళ్ళిపోవాలి.

జీవితం ఎవరికీ వడ్డించిన విస్తరి కాదు, కష్టపడవలసిందే. అది ప్రభుత్వ రంగంలో అయినా, ప్రయివేటు రంగంలో అయినా. ఇప్పుడున్న పరిస్థితులను బట్టి గట్టిగా ధైర్యంగా ఒకగంట కళ్ళు మూసుకొని ప్రశాంతంగా పడుకునే పరిస్థితి లేదు. ప్రశాంతంగా ఉన్నామా!?...కాలం పరుగెత్తి పోటీలో వెనుకబడిపోతాం. కనుక ఛాయిస్ మీదే. జాగర్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోండి.

**హిస్టరీ రఫీసార్‌గా ఎంతో వేదనతో నా జీవితంలో మొదటిసారిగా రాస్తున్న ఆర్టికల్ ఇది. కనుక ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలూ! ప్లీజ్ ఒకసారి తమ్ముళ్ళ, చెల్లెళ్ళ వేదనను అర్ధం చేసుకోరూ ..ప్లీజ్.**

**ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పోరాడంగా పోరాడంగా నోటిఫికేషన్లు వచ్చాయి. వీటిలో గ్రూప్-2 ఎగ్జాం వాయిదాల మీద వాయిదా పడుతూ వచ్చింది. ప్రిపరేషన్‌ని కంటిన్యూ చేద్దామా? లేదా ఆప్షన్ బికి వెళ్ళి పోదామా? అనేది అభ్యర్ధులకు సమస్యగా మారింది. సంవత్సరాలకి సంవత్సరాలు వెళ్ళిపోతున్నాయి. ఒకవేళ పోటీ పరీక్షల రంగంలో ఉండాలనుకుంటే రెండో ఆలోచన లేకుండా పరీక్ష జరిగే వరకూ ఎన్ని కష్టాలనైనా ధైర్యంతో ఎదుర్కొని గట్టి ప్రిపరేషన్ చేయాలి. లేదంటే మనపై మనకు కాన్ఫిడెన్స్ తెచ్చుకొని ఆప్షన్ బికి వెళ్ళిపోవటమే. రేపు మన జీవితంలో జరిగే ప్రతి విషయానికి మనమే బాధ్యులం కాబట్టి ఇది మనమే ఆలోచించుకోవాలి. మనమే నిర్ణయం తీసుకోవాలి.**





హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

### బలంగా నమ్ముకొని భద్రంగా....

చేపను పట్టుకోవడానికి చెరువులో గాలం వేసినపుడు ఆ చేప గాలానికి చిక్కేవరకూ ఓర్పుగా, ఒడుపుగా వేచి చూడాలి. గాలం వేయగానే చేప చిక్కుకోదు. ఐదారుసార్లు మనం ప్రయత్నించినపుడు చివరకు గ్యారెంటీగా చేప చిక్కి తీరుతుంది. ఇక్కడ మనకు కావలసినది ఓర్పు మరియు ఒడుపు. మనకు ఉద్యోగాలు రాకపోవడానికి, సకాలంలో పరీక్షలు జరగకపోవడానికి సిస్టమ్ ది తప్పు. మనది కాదు. దీనికి మనకు మనం శిక్షించుకుంటామా? చెప్పండి? మనలో మనం మానసిక అశాంతికి గురి అవుతామా? నో.. పోరాడాలి, పోరాడి తీరాలి. జాబ్ వచ్చే వరకు శక్తులన్నీ కూడదీసుకొని, కూడబలుక్కొని కోట్లాడాలి. అంతేగాని కోపాన్ని ఎలా పడితే అలా ఎవరిపై పడితే వారిపై కక్కేస్తామా? నాకు జాబ్ లేనపుడు నేను కేటరింగ్‌కి వెళ్ళాను, న్యూస్ పేపర్స్‌లో పార్ట్ టైం చేసాను. డబ్బులు లేక ఒక్కపూట అన్నం తిన్న రోజులున్నాయి. కానీ ప్రిపరేషన్‌ని మాత్రం వదలలేదు. ఏదో ఒకటి చేసుకొని బతికాం. అశోక్‌నగర్ చౌరస్తాలో మీలాగే బిక్కుబిక్కుమంటూ కళ్ళల్లో కన్నీళ్ళతో బతికాను. కానీ చివరకు గవర్నమెంటు జాబ్ సాధించాను. సో... ధైర్యంగా ప్రిపేరవ్వండి– బలంగా నమ్ముకొని భద్రంగా ముందుకు వెళ్ళండి.




## తెలంగాణ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల షెడ్యూలు

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 1 సర్వీసుల మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన షెడ్యూలును టీజీపీఎస్సీ విడుదల చేసింది. తాజా షెడ్యూల్ ప్రకారం మెయిన్స్ పరీక్షలు అక్టోబరు 21 నుంచి 27 వరకు జరుగుతాయి. ఈ నియామక ప్రక్రియ ద్వారా మొత్తం 563 గ్రూప్ 1 పోస్టులను టీజీపీఎస్సీ భర్తీ చేయనుంది.

హైదరాబాద్ కేంద్రంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని కమిషన్ కార్యదర్శి తెలిపారు.

గతంలో జూన్ 12వ తేదీన జారీ అయిన ప్రకటన ప్రకారం.. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరగాల్సి ఉంది. తాజా షెడ్యూల్‌లో ఈ పరీక్ష సమయంలో మార్పులు చేశారు. పరీక్ష సమయాన్ని అరగంట ముందుకు జరిపారు. అభ్యర్థుల సౌకర్యార్థం మెయిన్స్ పరీక్షల నమూనా జవాబు పత్రాన్ని ఆగస్టు 17 నుంచి టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు.

జవాబు పత్రం, హాల్ టికెట్‌పై ముద్రించిన సూచనలను అభ్యర్థులు తప్పనిసరి పాటించాలని కమిషన్ కార్యదర్శి తెలిపారు.

**టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్ ..**

- అక్టోబరు 21వ తేదీన అర్హత పరీక్ష జనరల్ ఇంగ్లిష్
- అక్టోబరు 22వ తేదీన పేపర్ 1 జనరల్ ఎస్సే
- అక్టోబరు 23వ తేదీన పేపర్ 2 హిస్టరీ, కల్చర్, జాగ్రఫీ
- అక్టోబరు 24వ తేదీన పేపర్ 3 ఇండియన్ సొసైటీ, కాన్‌స్టిట్యూషన్, గవర్నెన్స్
- అక్టోబరు 25వ తేదీన పేపర్ 4 ఎకానమీ, డెవలప్‌మెంట్
- అక్టోబరు 26వ తేదీన పేపర్ 5 సైన్స్ అండ్ టెక్నాలజీ, డేటా ఇంటర్‌ప్రిటేషన్
- అక్టోబరు 27వ తేదీన పేపర్ 6 తెలంగాణ పోరాటం, రాష్ట్ర ఏర్పాటు.

### ఆగస్టు 21 నుంచి యూజీసీ- నెట్ పరీక్షలు

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ జూన్ 2024 (యూజీసీ–నెట్) పరీక్షల అడ్మిట్ కార్డులను ఎన్‌టీఏ విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా ఆగస్టు 21, 22, 23, 27, 28, 29, 30, సెప్టెంబర్ 2, 3, 4 తేదీల్లో రోజుకు రెండు సెషన్ల చొప్పున ఈ పరీక్షలు నిర్వహిస్తారు. అభ్యర్థులు హాల్‌టికెట్లను https://ugcnet.nta.ac.in వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఈ ఏడాది నెట్ పరీక్షకు దేశవ్యాప్తంగా 11,21,225 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. జూన్ 18వ తేదీన దేశవ్యాప్తంగా యూజీసీ నెట్ పరీక్ష ను నిర్వహించారు. అయితే.. పేపర్ లీకైనట్లు తెలియడంతో ఈ పరీక్ష రద్దు చేసి ఈనెల 21 నుంచి మరోసారి ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు.

# UGC NET PAPER - I GENERAL STUDIES Previous Questions

**1. A shift in attitude in respondents between two points during data collection is called**
(1) Reactive effect (2) Maturation effect
(3) Regression effect
(4) Conditioning effect
Answer: (3)

**2. The time-frame in which a study explores a situation or problem is also called the**
(1) Reference period (2) Age
(3) Longitudinal (4) Retrospective time
Answer: (1)

**3 The major characteristic of correlation analysis is to seek out**
(1) Differences among variables
(2) Variations among variables
(3) Association among variables
(4) Regression among variables
Answer: (3)

**4. Which of the learner characteristics will influence his/her perspective in a course of study?**
i) Learner's commitment
ii) Parents interest in the learner
(iii) Prior knowledge of the learner
(iv) Skill of the learner in the concerned area
(v) Family size of the learner
(vi) Socio-economic background of the family to which the learner belongs
Choose the correct answer from the options given below:
(1) (i) (iii) and (iv)
(2) (i), (ii) and (Iii)
(3) (iii), (iv) and (v)
(4) (iv), (v) and (vi)
Answer: (1)

**5. The performance of a student is compared with another student in which type of testing?**
(1) Criterion referenced testing
(2) Diagnostic testing
(3) Summative testing
(4) Norm-referenced testing
Answer: (4)

**6. From the list given below identify those which are called Non-probability sampling procedures':**
(i) Simple random sampling
(ii) Dimensional sampling
(iii) Snowball sampling
(iv) Cluster sampling
(v) Quota sampling
(vi) Stratified sampling
Choose the correct option
(1) (i), (ii) and (Iii)
(2) (ii), (iv) and (V)
(3) (i), (iii) and 6V)
(4) (ii). (iii) and (V)
Answer: (4)

**7. The conceptual framework in which a research is conducted is called a**
(1) Synopsis of research
(2) Research design
(3) Research hypothesis
(4) Research paradigm Answer: (2)

**8. Which of the following is an example of a maximum performance test?**
(1) Personality tests
(2) Projective personality tests
(3) Aptitude tests
(4) Interest and attitude scales
Answer: (3)

**9 Which of the strategies in the list given below will be associated with direct teaching?**
(i) Providing examples and explanation
(ii) Promoting inquiry
(iii) Focussing on concepts
(iv) Giving review and recapitulation
(v) Oering practice and feedback
(vi) Problem raising and problem-solving
Choose the correct answer from the options given below:
(1) (i), (ii) and (iii)
(2) (ii), (iii) and (iv)
(3) (i), (iv) and (v)
(4) (iv) (v) and (vi)
Answer: (3)

**10. From the list given below identify those questions which are called process rather than content based questions?**
(i) Convergent questions
(ii) Divergent questions
(iii) Fact based questions
(iv) Concept based questions
(v) Open questions
(vi) Closed questions.
Choose the correct answer from the options given below:
(1) (i), (ii) and (iii)
(2) (ii), (iii) and (M
(3) (iv), (v) and (vi)
(4) (ii), (iii) and (v)
Answer: (4)

**11. The proposition 'No red is black is equivalent to which of the following propositions?**
(i) No black is red
(ii) All red are black
(iii) Some red are not black
(iv) Red is not black
Select the correct answer from the options given below:
(1) (i), (ii). (iii) and (iv)
(2) (iii) only (3) (1) and (iv)
(4) (iv) only Answer: (3)

**12. Given below are two premises with four conclusions drawn from them.**
Which of the following conclusions could be validly drawn from the premises?
Premises:
(i) Some bags are tables
(ii) All bags are chairs.
Conclusions:
(a) Some tables are chairs
(b) No chair is tablewww.netugc.com
(c) Some chairs are bags
(d) Some bags are not tables
Select the correct answer from the options given below:
(1) (a) and (c) (2) (b), (c) and (d)
(3) (a) and (d) (4) (b) only
Answer: (1)



**13. The average of 35 raw scores is 18. The average of first seventeen of them is 14 and that of last seventeen is 20. Find the eighteenth raw score.**
(1) 42 (2) 46
(3) 52 (4) 56
Answer: (3)

**14. Identify the reasoning in the following argument: Pre-active stage of classroom teaching is important just as pre-learning preparation stage of communication'**
(1) Hypothetical (2) Deductive
(3) Inductive (4) Analogical
Answer: (4)

**15. In the context of communication, usual sequence is**
(1) Language —> Communication —> Society —> Civilization
(2) Communication —> Society —> Language —> Civilization
(3) Communication —> Language —> Society —> Civilization
(4) Language —> Society —> Communication —> Civilization
Answer: (3)

**16. If REASON is coded as 5 and GOVERNMENT as 9, than what is the code for ACCIDENT?**
(1) 6 (2) 7 (3) 8 (4) 9
Answer: (2)

**17. When subject and predicate of both the premises are the same but they differ in quality only, it is known as**
(1) Contradictories (2) Contraries
(3) Subaltern (4) Super altern
Answer: (2)

**18. Which of the following fractions is the result of the sum of an integer and its reciprocal?**
1. 15/8 2. 26/5
3. 36/7 4. 37/5
Answer: (2)

**19. Mass media do not have pre-determined functions for everyone and people use them the way they like. This is suggestive of the fact that,**
(1) Audiences are active
(2) Content is of little significance
(3) Content lacks plurality
(4) Audiences are homogeneous
Answer: (1)

**20. If proposition 'All republics are grateful' is taken to be true then which of the following propositions can be false?**
(i) Republics are not grateful
(ii) Some republics are not grateful
(iii) No republics are grateful
(iv) Some republics are grateful
Select the correct answer from the options given below:
(1) (i) only (2) (ii) only
(3) (i). (ii) and (iii) (4) (ii) and (iii)
Answer: (3)

**21 Sanjay sold an article at a loss of 25%. If the selling price had been increased by Rs. 175, there would have been a gain of 10%. What was the cost price of the article?**
(1) Rs. 350 (2) Rs. 400
(3) Rs. 500 (4) Rs. 750
Answer: (3)


**22. A communication process can be considered complete when**
(1) The sender transmits the message
(2) The message enters the channel
(3) The message leaves the channel
(4) The receiver understands the message
Answer: (4)

**23. A customer writes to a bank, 'Kindly send me a statement of my transactions in my savings bank account 'A' during the last three months". In terms of communication it will be called**
(1) Input (2) Message
(3) Output (4) Feedback
Answer: (2)

**24. A train leaves Agra at 5 am and reaches Delhi at 9 am. Another train leaves Delhi at 7 am and reaches Agra at 10:30 a.m. At what time do the two trains cross each other?**
(1) 6:36 am (2) 6:56 am
(3) 7 am (4) 7:56 am
Answer: (4)

# DSC/TET ENGLISH PRACTICE QUESTIONS

## Parts of Speech-2




(Continued from last week....)

**38.Choose the sentence with reciprocal pronoun.**
1. The sisters helped one another.
2. Each of the soldiers has a gun.
3. Whose book is this?
4. Someone picked my purse.

**39.I saw the girl, .................. the head-master gave the cash prize.**
1. Who 2. Whose
3. Whom 4. That

**40.Choose the adjective that indicates possession.**
1. Mine 2. Your
3. hers 4. All the above

**41.Match the following :**

| Question word | Type of Adverb |
|---|---|
| 1. How much ( ) | a. adverb of place |
| 2. How often ( ) | b. adverb of degree |
| 3. How ( ) | c. Adverb of time |
| 4. When ( ) | d. adverb of fre quency |
| ( ) | e. adverb of manner |

1. b,d,c,e 2. d,b,e,c
3. b,c,d,e 4. b,d,e,c

**42.Choose the sentence with qualitative adjective**
1. Reetu is a pretty girl.
2. She has no knowledge
3. This is my book.
4. That problem is not yours.

**43.Choose the sentence with proper adjective**
1. I study English every year.
2. Mahindra is an Indian Brand.
3. Karthik is kind and helpful.
4. Whose is it?

**44.Choose the sentence with Numerical adjective?**
1. Your house is very near.
2. This house is very old.
3. "I" is the first person .
4. Each soldier has a gun.

**45.Choose the sentence with correct order of pronoun :**
1. You, I and he went to school.
2. He, you and I went to school.
3. He, I and you went to school.
4. You, he and I went to school.

**46.Choose the sentence with incorrect order of adjectives.**
1. She gave me a nice round red square table.
2. I saw an old rectangular black plastic car.
3. He sent me a pretty new pink rubber toy.
4. We bought a new round green Italian chair.

**47.I don't know what plans you have? (What - ?)**
1. Subordinate conjunction.
2. Interrogative pronoun.
3. Interrogative adjective.
4. Interrogative adverb.

**48.One should take care of ................. parents.**
1. His 2. her
3. One's 4. Every one's

**49.I was ten last night when we parted. (When - ?)**
1. Conjunction 2. Pronoun
3. Adverb 4. Adjective

**50.Which of the following is NOT a relative pronoun?**
1. Who 2. Which
3. That 4. Where

**51.Which of the following is NOT a relative adverbs?**
1. Whom 2. When
3. Why 4. How

**52.Choose the sentence with interrogative adverb?**
1. Who are you?
2. Why are you doing that?
3. Whose mobile is it?
4. Which is your book?

**53.Choose the sentence with interrogative pronoun?**
1. Whose book is it?
2. Which book do you like?
3. Whom did you meet?
4. When did you come?

**54.Choose the sentence without interrogative adjective.**
1. Which time did you wake up?
2. Whose are those books?
3. What books did you buy?
4. Whose books are these?

**55.Choose the pair with adverbs of reason?**
1. Hence - therefore.
2. therefore - and 3. Always - never
4. Hence - Often

**56.Choose the pair with adverbs of manner.**
1. Fast - twice 2. Slowly - Fastly
3. Well - fast 4. Good - well

**57.Choose the pair with adverbs of degree**
1. So-pretty 2. Twice - always
3. Well - never 4. Enough - Once

**58.Which of the following is NOT an adjective forming suffix?**
1. _ly 2. _ing
3. _ship 4. _ive

**59.Which of the following is an adjective forming suffix ?**
1. _ant 2. _ness
3. _wise 4. _dom

**60. Adjective describe :**
1. Nouns and Pronouns
2. Verbs and Adverbs
3. Adverbs and Adjectives
4. Nouns and Verbs

**61.Adverbs can't describe :**
1. Adverb 2. Adjective
3. Noun 4. Verb

**62.Choose the adjective among the following :**
1. Clearly 2. Welly
3. Smoothly 4. Likely

**63.Choose the adverb among the following :**
1. Friendly 2. lovely
3. Perfectly 4. Holy

**64.Choose the word that can't be used as an adverb and an adjective**
1. Daily 2. Homely
3. Hourly 4. Early

**65.Select the list that can be used as only adverbs :**
1. Daily, early, yearly, weekly
2. Fast, half, just, low
3. Loudly, Slowly, Quickly, Strongly
4. Lonely, Luckly, Hard, Simply

**66.Choose the blank that takes adverb**
1. Children feel ........................
2. The coffee tastes ............................
3. He is .............................
4. They spoke ..................................

**67.Choose the relative adverb**
1. Which 2. Who
3. When 4. What

**68.Choose the relative pronoun**
1. Where 2. Which
3. How 4. Why

**69.Choose the type of pronoun which can be used as a subject :**
1. Objective Pronoun
2. Possessive Pronoun
3. Reflexive Pronoun
4. Reciprocal Pronoun

**70.Choose the possessive word that can't be used before a noun**
1. His 2. Our
3. Its 4. Hers

**71.Choose the possessive word that can be used before a noun :**
1. His 2. Hers
3. Ours 4. Yours

**72.Choose the word that can be used neither a pronoun nor an adjective**
1. These 2. Those
3. Their 4. There

**73.Karthik sir and I formed a batch. Choose the pronoun that can replace the subject, "Karthik Sir and I"**
1. He 2. They
3. We 4. I

**74.Choose the monosex word from the following :**
1. You 2. We
3. He 4. They

**75.Choose the word that can be used with both singular and plural verbs**
1. Crew 2. Poetry
3. Hair 4. Money

**76.Choose the noun that can't be treated either as singular or plural :**
1. Family 2. Team
3. Jury 4. News

**77.Choose the verb that can't be used in present continuous tense :**
1. Sleep 2. Love
3. Read 4. Watch

**78.**

| Usage | Type of Verb |
|---|---|
| 1. Tense Verb ( ) | a. Transitive verb |
| 2. Objectiveless verb ( ) | b. Finite Verb |
| 3. Tenseless verb ( ) | c. Auxiliary Verb |
| 4. Objective Verb ( ) | d. Intransitive verb |
| | e. non-finite verb |

1. b,e,d,a 2. b,d,e,a
3. a,d,e,b 4. d,b,a,e

**79.Choose the sentence with gerund:**
1. Reading books, I went to play
2. Reading books is my habit
3. He is reading books
4. I saw her reading books.

**80.Choose the sentence without gerund**
1. My habit is singing songs
2. She is singing songs.
3. Singing songs is my hobby.
4. She started singing.

**ANSWERS**

| | | | | |
|---|---|---|---|---|
| 38) 1 | 39)3 | 40) 2 | 41)4 | 42)1 |
| 43)2 | 44)3 | 45)4 | 46)1 | 47)3 |
| 48)3 | 49)3 | 50)4 | 51)1 | 52)2 |
| 53)3 | 54)2 | 55)1 | 56)3 | 57) 1 |
| 58)3 | 59)1 | 60)1 | 61)3 | 62)4 |
| 63)3 | 64)2 | 65)3 | 66)4 | 67)3 |
| 68)2 | 69)2 | 70)4 | | |
| 71)1 | 72)4 | 73)3 | | |
| 74)3 | 75)1 | 76)4 | | |
| 77) 2 | 78)2 | 79)2 | | |
| 80)2 | | | | |



**Karthik Nitturu**
English Faculty
Anantapur

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

### మానవాభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ)

పాకిస్తాన్ ఆర్థికవేత్త మహబూబ్-ఉల్-హక్ నాయకత్వంలో 1990 సంవత్సరంలో ఐక్యరాజ్య సమితి అభివృద్ధి పథకం (యుఎన్‌డిపి) తయారుచేసిన తన మొదటి మానవ అభివృద్ధి రిపోర్టు (HDR)లో మానవ అభివృద్ధి సూచికను ప్రవేశపెట్టింది.

HDI : Human Development Index

UNDP : United Nations Development Programme

HDR : Human Development Report

- మానవ అభివృద్ధికి సంబంధించిన మూడు ప్రాథమిక అంశాల అభివృద్ధి సగటును మానవ అభివృద్ధి సూచిక కొలుస్తుంది. అవి :
- **దీర్ఘకాలిక ఆరోగ్యవంతమైన జీవితం** : దీనిని ఆయుర్దాయం ద్వారా కొలుస్తారు.
- **పరిజ్ఞానం** : దీనిని వయోజన అక్షరాస్యతరేటు, విద్యారంగంలోని స్థూల విద్యార్థుల నమోదు నిష్పత్తి ద్వారా లెక్కిస్తారు.
- **ఉన్నత జీవన ప్రమాణం** : దీనిని తలసరి స్థూల దేశీయ ఉత్పత్తి ద్వారా లెక్కిస్తారు.

HDI ని లెక్కించడానికి పై మూడు అంశాలలో ఒక్కొక్క అంశానికి సూచికను తయారుచేసి, ఒక్కొక్క సూచికకు కింద తెల్పిన విధంగా కనిష్ట, గరిష్ట విలువలను నిర్ణయిస్తారు.

| వరుస సంఖ్య | సూచిక | కనిష్టవిలువ | గరిష్టవిలువ |
|---|---|---|---|
| 1. | ఆయుర్దాయం | 25 | 85సం.లు |
| 2.1 | వయోజన అక్షరాస్యత రేటు | 100 | 0 |
| 2. | స్థూల నమోదు నిష్పత్తి | 100 | 0 |
| 3. | తలసరి స్థూల దేశీయ ఉత్పత్తి (కొనుగోలుశక్తి ఆధారంగా యుఎస్ డాలర్లలో) | 40,000 | 100 |

- 1990 నుండి 2010 వరకు తలసరి స్థూల దేశీయ ఉత్పత్తి కనిష్టంగా 100 డాలర్లు కాగా గరిష్టం 40,000 డాలర్లు.
- 2010 నుండి తలసరి స్థూల దేశీయోత్పత్తి గరిష్టం 75,000 డాలర్లు.
- ప్రతి అంశం పనితీరును 0 నుండి 1 మధ్య విలువలను ఇచ్చి ఈ క్రింది సూత్రం ద్వారా అంచనా వేస్తారు.
- అంశపు సూచిక : (వాస్తవ విలువ-కనిష్ట విలువ)/(గరిష్ట విలువ-కనిష్ట విలువ)
- HDI విలువ 0 నుండి 1 మధ్య ఉంటుంది.
- 0 అత్యల్ప HDI ని సూచిస్తే, 1 అత్యధిక HDI ని సూచిస్తుంది.
- మానవ అభివృద్ధి రిపోర్టు 2011 ప్రకారం ప్రపంచ దేశాలను నాలుగు రకాలుగా విభజించారు. అవి

ఎ) అత్యధిక మానవాభివృద్ధి దేశాలు : HDI విలువ 0.800 లేదా అంతకు మించి ఉన్న దేశాలు.

బి) అధిక మానవాభివృద్ధి దేశాలు : HDI విలువ 0.700 నుండి 0.799 మధ్య గల దేశాల గ్రూపు

సి) మధ్యస్థ మానవాభివృద్ధి దేశాలు : HDI విలువ 0.555 నుండి 0.699 మధ్య గల దేశాల గ్రూపు

డి) అల్ప మానవాభివృద్ధి దేశాలు : HDI 0.555 కంటే తక్కువ ఉన్న దేశాలు.

- ఆయుర్దాయం, అక్షరాస్యత, జీవన ప్రమాణాల ఆధారంగా రూపొందించిన మానవాభివృద్ధి సూచీలో ప్రపంచ దేశాలు వరుసగా రెండేళ్ళు (2020, 2021 సం॥లలో) వెనక్కి పయనిస్తున్నట్లుగా UNDP వెల్లడించింది.
- అనిశ్చిత సమయాలు, అస్థిరమైన జీవితాలు అనే పేరుతో, మానవాభివృద్ధి సూచిక (2021-22)ను UNDP ప్రచురించింది. 32 ఏళ్ళలో ప్రపంచ దేశాల్లో మానవాభివృద్ధి క్షీణించడం ఇదే మొదటిసారి అని చెప్పవచ్చు.

**మానవాభివృద్ధి సూచిక : భారతదేశం :**

ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 193 దేశాల సమాచారం ఆధారంగా, ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం తాజాగా విడుదల చేసిన 'మానవాభివృద్ధి నివేదిక 2022-23'ను 'బ్రేకింగ్ ది గ్రిడ్‌లాక్ - రీ ఇమేజినింగ్ కో-ఆపరేషన్ ఇన్ ఎ పోలరైజ్డ్ వరల్డ్' అనే పేరుతో విడుదల చేసింది.

- ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం తాజాగా విడుదల చేసిన మానవాభివృద్ధి సూచీ 2022 లో 134 స్థానంలో నిలిచింది.
- మానవాభివృద్ధి సూచీ 2021లో 0.633 విలువతో 135వ స్థానంలో ఉండగా HDI 2022లో 0.644 విలువతో 134వ స్థానంలో భారత్ నిలిచింది.
- సరిహద్దు దేశాలైన చైనా 75వ స్థానం, శ్రీలంక 78వ స్థానంలో ఉండి, ఈ రెండూ అధిక మానవాభివృద్ధి చెందిన దేశాల విభాగంలో ఉన్నాయి.
- నేపాల్ (146), పాకిస్థాన్ (164)లు భారత్ కంటే తక్కువ స్థానాల్లో నిలిచాయి.
- మానవాభివృద్ధి సూచిక-2022లో స్విట్జర్లాండ్ విలువతో మొదటి స్థానం ఆక్రమించగా తర్వాత స్థానాల్లో ఈ క్రింది దేశాలు ఉన్నాయి.




## మానవాభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ)

- రెండవ స్థానం : నార్వే (0.966)
- మూడవ స్థానం : ఐస్‌లాండ్ (0.959)
- నాల్గవ స్థానం : హాంకాంగ్ (0.956)
- ఐదవ స్థానం : డెన్మార్క్ (0.948)
- చివరి ఐదు స్థానాల్లో ఉన్న దేశాలు :
- 193వ ర్యాంకు : సోమాలియా (0.380)
- 192వ ర్యాంకు : సౌత్ సూడాన్(0.381)
- 191వ ర్యాంకు : సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ (0.387)
- 190వ ర్యాంకు : నైగర్ (0.394)
- 189వ ర్యాంకు : చాద్ (0.394)
- భారతదేశం యొక్క లింగ అసమానతల సూచీ (Gender Inequality Index-GII) 2022 తాజా నివేదిక ప్రకారం భారత్ 0.437 విలువతో 108 వ స్థానంలో ఉంది. గతంతో పోల్చినపుడు (2021 సం.) భారత్ 122వ స్థానంలో ఉంది.
- GII సూచీ విలువ 0 నుండి 1 ఉంటుంది.
- '0' విలువ అత్యధిక అభివృద్ధి చెందిన దేశాన్ని సూచిస్తే '1' విలువ అత్యల్ప అభివృద్ధి చెందిన దేశాన్ని సూచిస్తుంది.

**ఆర్థిక స్వేచ్ఛా సూచీ :**

ఫ్రేసర్ ఇన్‌స్టిట్యూట్ (కెనడా) మరియు సెంటర్ ఫర్ సివిల్ సొసైటీ (ఢిల్లీ) కలిసి రూపొందించిన ఎకనామిక్ ఫ్రీడమ్ ఆఫ్ ద వరల్డ్ (2021) నివేదికను సెప్టెంబరు 21, 2023లో విడుదల చేయడమైనది.

- మొత్తం 165 దేశాలకు సంబంధించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని విడుదల చేసిన ఈ సూచీలో భారత్ 87వ స్థానాన్ని ఆక్రమించగా, సింగపూర్ అగ్రస్థానంలో నిలిచింది.
- హాంకాంగ్, స్విట్జర్లాండ్, న్యూజిలాండ్, అమెరికా, ఐర్లాండ్, డెన్మార్క్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, కెనడాలు తర్వాత స్థానాల్లో నిలిచాయి.
- వెనిజులా చివరి స్థానంలో ఉంది. జపాన్ 20, జర్మనీ 23, రష్యా 104, చైనా 111వ స్థానంలో ఉన్నాయి.

**అంతర్జాతీయ ఆకలి సూచీ :**

- కన్సర్న్ వరల్డ్ వైడ్ మరియు వెల్త్ హంగర్ హిల్ఫ్ సంస్థలు కలిసి అంతర్జాతీయ ఆకలి సూచీ (గ్లోబల్ హంగర్ ఇండెక్స్-జిహెచ్ఐ)ని రూపొందించాయి.

జిహెచ్ఐ స్కోర్ ఆకలి తీవ్రతను ప్రతిబింబించే

- 100 పాయింట్ స్కేలులో లెక్కించబడుతుంది.
- '0' అనేది ఉత్తమ స్కోర్ అనగా సున్నా మార్కులు వస్తే ఆ దేశంలో ఆకలి లేనట్లుగా భావించబడుతుంది. 100 మార్కులు పొందిన దేశాలలో ఆకలి సమస్య అత్యంత దారుణంగా ఉన్నట్లు అర్థం.

గ్లోబల్ హంగర్ ఇండెక్స్-2023 వివరాల ప్రకారం

- 125 దేశాల జాబితాలో భారతదేశం 111వ స్థానంలో ఉంది. ఇది తీవ్రమైన ఆకలిని సూచిస్తుంది.
- పొరుగుదేశాలైన పాకిస్తాన్ (102వ), బంగ్లాదేశ్ (81వ), నేపాల్ (69వ) శ్రీలంక (60వ)లు భారత్ కంటే మెరుగైన స్కోర్ సాధించాయి.
- జిహెచ్ఐ-2023 నివేదిక ప్రకారం బెలారస్, బోస్నియా & హెర్జెగోవినా, చిలీ, చైనాలు తక్కువస్థాయి ఆకలి ఉన్న దేశాలలో అగ్రస్థానంలో ఉన్నాయి. యెమెన్, మడగాస్కర్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్‌లు అట్టడుగు స్థాయిలో ఉన్నాయి.

**ప్రపంచ ఆకలి దినోత్సవం-2024 యొక్క థీమ్ :** అభివృద్ధి చెందుతున్న తల్లులు, అభివృద్ధి చెందుతున్న ప్రపంచం.

**గ్లోబల్ పీస్ ఇండెక్స్ - 2024 :**

- ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎకనామిక్స్ & పీస్ విడుదల చేసిన గ్లోబల్ పీస్ ఇండెక్స్-2024 ప్రకారం ప్రపంచంలో అత్యంత శాంతియుత దేశంగా ఐస్‌లాండ్ మరోసారి అవతరించింది. 2008 నుండి దాని అగ్రస్థానాన్ని కొనసాగిస్తున్నది.
- 163 దేశాల శాంతియుత స్థాయిని అంచనా వేయడం ద్వారా భారత్ ప్రపంచ జిపిఐ-2024లో ప్రపంచవ్యాప్తంగా 116వ స్థానంలో ఉంది. ఇది 2023లో 126వ ర్యాంక్, 2020లో 139వ ర్యాంక్ మరియు 2019లో 141వ ర్యాంక్ నుండి గణనీయమైన మెరుగుదల అని చెప్పవచ్చు.

**మొదటి పది అత్యంత శాంతియుత దేశాలు :**

- ఐస్‌లాండ్, ఐర్లాండ్, ఆస్ట్రియా, న్యూజిలాండ్, సింగపూర్, స్విట్జర్లాండ్, పోర్చుగల్, డెన్మార్క్, స్లోవేనియా, మలేషియా అత్యంత శాంతియుత దేశాలుగా ఉన్నాయి.
- యెమెన్, సూడాన్, దక్షిణ సూడాన్, పాలస్తీనా, మయన్మార్ మరియు ఆఫ్ఘనిస్తాన్ అత్యల్ప శాంతియుత దేశాలుగా ఉన్నాయి.
- జిపిఐ-2024 లో పశ్చిమ ఐరోపా ప్రపంచవ్యాప్తంగా అత్యంత శాంతియుత ప్రాంతంగా గుర్తించబడింది. మొదటి పది అత్యంత శాంతియుత దేశాలలో ఏడు దేశాలు ఇక్కడే ఉన్నాయి.
- గ్రీస్, 40వ ర్యాంక్‌తో శాంతియుతలో గణనీయమైన అభివృద్ధిని కనబరిచింది. దీనికి విరుద్ధంగా టర్కీ ఐరోపాలో అతి తక్కువ శాంతియుత దేశంగా 136వ స్థానంలో ఉంది.
- ఆసియా-పసిఫిక్ ప్రాంతం గ్లోబల్ పీస్ ఇండెక్స్ 2024లో మొత్తం స్కోరు 0.1 శాతం తగ్గినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా రెండవ అత్యంత శాంతియుత ప్రాంతంగా తన స్థానాన్ని కొనసాగిస్తోంది.
- న్యూజిలాండ్, పసిఫిక్ ప్రాంతంలో అత్యంత శాంతియుతమైన దేశంగా 4వ స్థానంలో ఉంది.
- ఆసియాలో అత్యంత శాంతియుత దేశాలుగా సింగపూర్ మరియు మలేషియాలు వరుసగా 5వ మరియు 10వ స్థానాల్లో ఉన్నాయి. దీనికి విరుద్ధంగా ఉత్తర కొరియా అతి తక్కువ శాంతియుత దేశంగా 152వ స్థానంలో ఉంది.
- ఉత్తర అమెరికా ప్రాంతం శాంతియుత సూచికలో కేవలం రెండు దేశాలను మాత్రమే కలిగి ఉంది. అవి కెనడా మరియు అమెరికా. కెనడా 11వ స్థానంలో ఉంది.

**రష్యా మరియు యురేషియా ప్రాంతం :**

- ఈ ప్రాంతంలో అత్యంత శాంతియుత దేశం కజకిస్తాన్ (59వ స్థానం), ఉక్రెయిన్ 157, రష్యా 159 స్థానంలో ఉన్నాయి.

**ఉత్తర ఆఫ్రికా మరియు మధ్య ప్రాచ్యం :**

- ఇజ్రాయెల్-గాజా శత్రుత్వం, అంతర్గత సూడానీస్ వివాదాల కారణంగా అతి తక్కువ శాంతియుత ప్రాంతంగా ఉంది. యెమెన్ ఈ ప్రాంతంలోని అతి తక్కువ శాంతియుత దేశంగా 163వ స్థానంలో ఉంది. దీనికి విరుద్ధంగా కువైట్ 25వ ర్యాంకుతో ఈ ప్రాంతంలో అత్యంత శాంతియుత దేశంగా ఉంది.

**ఆగ్నేయాసియా:**

- ఈ ప్రాంతంలో అత్యంత శాంతియుత దేశంగా భూటాన్ 21వ స్థానంలో ఉంది.
- ఈ ప్రాంతంలో అతి తక్కువ శాంతియుత దేశం ఆఫ్ఘనిస్తాన్. ఇది ప్రపంచవ్యాప్తంగా 160వ స్థానంలో ఉంది. నేపాల్ (80), బంగ్లాదేశ్ (93), శ్రీలంక (100), భారత్ (116), పాకిస్తాన్ (140), భూటాన్‌లు తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

**ప్రాక్టీస్ బిట్స్ :**

**1. హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ (హెచ్‌డిఐ) 2022 లో మొత్తం 193 దేశాలు ర్యాంక్ పొందాయి. వీటిలో మొదటి స్థానంలో ఉన్న దేశం ఏది?**

ఎ. స్విట్జర్లాండ్ బి. నార్వే
సి. ఐస్‌లాండ్ డి. డెన్మార్క్

జవాబు :ఎ

**2. హుమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ డెవలప్ చేసిన ఆర్థిక వేత్త ఎవరు?**

ఎ. జె.ఎం. కీన్స్
బి. గున్నార్ మిర్డాల్
సి. మహబూబ్ ఉల్-హక్
డి. అభిజిత్ వినాయక్ బెనర్జీ

జవాబు : సి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2024 ROUND UP FEBRUARY

1 ఉత్తరాఖండ్ తొలి మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎవరు నియమితులయ్యారు?
A. రాధా రాటూరి B. కుసుమ్ కంద్వాల్
C. కామినీ గుప్తా D. గీతా ఖన్నా

2. ఇటీవల వార్తల్లో చూసిన అల్పెంగ్లో అంటే ఏమిటి?
A. కొత్త రకం పర్వతం
B. సూర్యుని ద్వారా పర్వత సానువుల ప్రకాశాన్ని కలిగి ఉన్న సహజ దృగ్విషయం
C. పర్యావరణ సంస్థ
D.పర్వత ప్రాంతాలలో కనుగొనబడిన అరుదైన పుష్పం

3. భారతదేశంలో స్నో లెపార్డ్ పాపులేషన్ అసెస్‌మెంట్ (SPAI) నివేదిక ప్రకారం, అత్యధిక సంఖ్యలో మంచు చిరుతపులి ఉన్న రాష్ట్రం ఏది?
A. లడఖ్ B. జమ్మూ మరియు కాశ్మీర్
C. హిమాచల్ ప్రదేశ్ D. సిక్కిం

4. ఇటీవల వార్తల్లో చూసిన సల్హేర్ కోట, శివనేరి కోట మరియు పన్హాలా కోట భారతదేశంలోని ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
A. మధ్యప్రదేశ్ B. మహారాష్ట్ర?
C. కర్ణాటక D. రాజస్థాన్

5.ఇటీవల, ఏ మంత్రిత్వ శాఖ "ది ఇండియన్ ఎకానమీ: ఎ రివ్యూ" పేరుతో నివేదికను విడుదల చేసింది?
A. వ్యవసాయ మంత్రిత్వ శాఖ
B. వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ
C. ఆర్థిక మంత్రిత్వ శాఖ?
D. హోం మంత్రిత్వ శాఖ

6. ఇటీవల వార్తల్లో చూసిన మార్తాండ్ సూర్య దేవాలయం ఏ రాష్ట్రం/యూటీలో ఉంది?
A. లడఖ్ B. రాజస్థాన్
C. జమ్మూ & కాశ్మీర్ D. మధ్యప్రదేశ్

7. ఇటీవల వార్తలలో కనిపించిన నల్ల-కిరీటం గల నైట్ హెరాన్ యొక్క ప్రాథమిక నివాసం ఏది?
A. చిత్తడి నేలలు
B. ఉష్ణమండల వర్షారణ్యాలు
C. ఎడారులు D. మంచు పర్వతాలు

8. ఇటీవల, ఆస్ట్రేలియన్ ఓపెన్,2024లో మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఏ క్రీడాకారిణి గెలుచుకుంది?
A. అంకిత రైనా B. అరీనా సబలెంకా
C. జెంగ్ క్విన్వెన్ D. బార్బోరా క్రేజికోవా

9. ఇటీవల వార్తల్లో కనిపించే 'కలైంజర్ స్పోర్ట్స్ కిట్' పథకాన్ని ఏ రాష్ట్రం ప్రారంభించింది?
A. తమిళనాడు B. కేరళ
C. కర్ణాటక D. మహారాష్ట్ర

10. ఇటీవల వార్తల్లో పేర్కొన్న 'వోల్ట్ టైఫూన్' అంటే ఏమిటి?
A. ఒక కొత్త కృత్రిమ మేధస్సు సాధనం
B. కొత్త పర్యావరణ చొరవ
C. సైబర్ హ్యాకింగ్ గ్రూప్?
D. ఒక క్రిప్టోకరెన్సీ

11 ఇటీవల వార్తల్లో కనిపించిన తాంథై పెరియార్ వన్యప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?
A. తమిళనాడ B. కేరళ
C. కర్ణాటక D. మహారాష్ట్ర

12.C- CARES వెబ్ పోర్టల్, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ రంగానికి సంబంధించినది?
A. పెట్రోలియం రంగం
B. పునరుత్పాదక ఇంధన రంగం
C. బొగ్గు రంగం
D. వ్యవసాయ రంగం

13.మెసోలిథిక్ యుగం రాక్ పెయింటింగ్స్ ఇటీవల ఏ రాష్ట్రంలో కనుగొనబడ్డాయి?
A. తెలంగాణ B. మధ్యప్రదేశ్
C. గుజరాత్ D. ఉత్తర ప్రదేశ్

14. ఇటీవల వార్తల్లో కనిపించే 'డిజిటల్ డిటాక్స్' చొరవ ఏ రాష్ట్రంతో సంబంధం కలిగి ఉంది?
A. కేరళ B. కర్ణాటక
C. రాజస్థాన్ D. మహారాష్ట్ర

15. ఇటీవల వార్తల్లో పేర్కొన్న ఫెంటానిల్ అంటే ఏమిటి?
A. ఒక రకమైన మందు?
B. ఇన్వాసివ్ ప్లాంట్
C. కృత్రిమ మేధస్సు సాధనం
D. గ్రహశకలం

16. వీట్ బ్లాస్ట్, ఇటీవల వార్తల్లో కనిపించింది, గోధుమ పంటకు వచ్చే వ్యాధి కింది వాటిలో దేని వల్ల వస్తుంది?
A. ఫంగస్ B. బాక్టీరియా
C. హెల్మిన్త్స్ D. వైరస్

17.ఇటీవల వార్తల్లో చూసిన GHAR పోర్టల్' ప్రాథమిక లక్ష్యం ఏమిటి?
A. చారిత్రక కట్టడాల పునరుద్ధరణను పర్యవేక్షించండి మరియు ట్రాక్ చేయండి
B. పిల్లల పునరుద్ధరణ మరియు స్వదేశానికి తిరిగి రావడాన్ని డిజిటల్‌గా ట్రాక్ చేయండి మరియు పర్యవేక్షించండి
C. పిల్లలకు ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం
D. రాబోయే విపత్తుల గురించి నిజ సమయ




నవీకరణలను అందించడానికి

18.ఇటీవల వార్తల్లో కనిపించిన 'ఐఎన్ఎస్ సంధాయక్' ఎలాంటి నౌక?
A. సర్వే వెసెల్ షిప్? B. ఫ్రిగేట్
C. నావల్ డిస్ట్రాయర్
D. విమాన వాహక నౌక

19.బాల కార్మికులను రక్షించేందుకు ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం 'ఆపరేషన్ స్మైల్ ఎక్స్'ని ప్రారంభించింది?
A. రాజస్థాన్ B. ఉత్తర ప్రదేశ్
C. తెలంగాణ D. కర్ణాటక

20.ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం 2024 యొక్క థీమ్ ఏమిటి?
A. కేర్ గ్యాప్‌ను మూసివేయండి
B. మాకు మించినది కాదు
C. కలిసి ఏదైనా చేద్దాం
D. మనం చేయగలం నేను చేయగలం

21, ఇటీవల వార్తల్లో కనిపించే రోటోరువా సరస్సు ఏ దేశంలో ఉంది?
A. ఫ్రాన్స్ B. న్యూజిలాండ్
C. ఆస్ట్రేలియా D. రష్యా

22. ఇటీవల వార్తలలో చూసిన గామా కిరణ ఖగోళ శాస్త్రం PeV ఎనర్జీస్ ఫేజ్-3 (GRAPES-3) ప్రాజెక్ట్ యొక్క ప్రాథమిక దృష్టి ఏమిటి?
A. కాస్మిక్ కిరణాలను అధ్యయనం చేయడానికి
B. ఎక్సోప్లానెట్ అధ్యయనం చేయడానికి
C. డార్క్ మ్యాటర్‌ను పరిశోధించడం
D. భూమి యొక్క సహజ వనరులను కొలవడం

23. ఇటీవల, యూనిఫాం సివిల్ కోడ్ నివేదికను ఏ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది?
A. రాజస్థాన్ B. ఉత్తర ప్రదేశ్
C. ఉత్తరాఖండ్ D. హిమాచల్ ప్రదేశ్

24.ఇటీవల, యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ చెల్లింపు వ్యవస్థను ఆమోదించిన మొదటి యూరోపియన్ దేశం ఏది?
A. జర్మనీ B. ఇటలీ
C. ఫ్రాన్స్ D. స్పెయిన్

25. 'వ్యాయామం వాయు శక్తి 24' ఎక్కడ నిర్వహించబడుతుంది?
A. జోధ్‌పూర్ B. పోఖ్రాన్
C. బాలాసోర్ D. అజ్మీర్

26. ఇటీవల వార్తల్లో కనిపించే త్రిప్స్ పర్విస్పినస్, కింది వాటిలో ఏ జాతికి చెందినది?
A. ఇన్వాసివ్ పెస్ట్ జాతులు
B. సీతాకోకచిలుక
C. స్పైడర్ D. చేప

27.ఇటీవల మరణించిన హేగే జింగోబ్ ఏ దేశానికి అధ్యక్షుడిగా ఉన్నారు?
A. అంగోలా B. బోట్స్వానా
C. జాంబియా D. నమీబియా

28. భారతదేశం యొక్క మొదటి డిజిటల్ నేషనల్ మ్యూజియం ఆఫ్ ఎపిగ్రఫీ ఎక్కడ ప్రారంభించబడింది?
A. హైదరాబాద్ B. బెంగళూరు
C. చెన్నై D. జైపూర్

29.ఇటీవల వార్తల్లో కనిపించిన యొక్క ఉత్తమ వివరణ కింది వాటిలో ఏది?
A. గ్రహాలను గుర్తించడానికి ఒక రవాణా పద్ధతి
B. అధిక-వేగం ఖర్చు చేయగల వైమానిక లక్ష్యం
C. ఉపగ్రహం
D. తదుపరి తరం స్టెల్త్ విమానం

30.మేరా గావ్ మేరీ ధరోహర్ కార్యక్రమం, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ మంత్రిత్వ శాఖ కింద వస్తుంది?
A. ఆర్థిక మంత్రిత్వ శాఖ
B. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ
C. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ
D. రక్షణ మంత్రిత్వ శాఖ

31. ఇటీవల వార్తల్లో కనిపించిన 'లూపస్' అనే పదం కింది వాటిలో దేనికి సంబంధించినది?
A. ఆటో ఇమ్యూన్ వ్యాధి
B. ఒక భౌగోళిక నిర్మాణం
C. ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహం
D. ఇన్వాసివ్ ప్లాంట్

32.దీన్‌బంధు చోటూ రామ్ థర్మల్ పవర్ ప్లాంట్, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ దేశంలో ఉంది?
A. ఉత్తరాఖండ్ B. హర్యానా
C. మధ్యప్రదేశ్ D. గుజరాత్

33. ఫిచ్ అంచనాల ప్రకారం, 25-26లో భారత దేశానికి అంచనా వేయబడిన ద్రవ్య లోటు ఎంత?
A. 5.2 B. 5.4
C. 5.8 D. 5.7

34. ఇటీవల వార్తల్లో చూసిన సెపాహిజాలా వన్యప్రాణుల అభయారణ్యం , ఏ రాష్ట్రంలో ఉంది?
A. మిజోరం B. మణిపూర్
C. త్రిపుర D. అస్సాం

35 .ఇటీవల వార్తలలో చూసిన SAMARTH పథకం యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటి?
A. ఉన్నత విద్య కోసం గ్రామీణ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందించడం
B. రైతులకు సహాయం అందించడం
C.లకు సహాయం అందించడం
D. పిల్లలకు సమగ్ర వైద్య సంరక్షణ అందించడం

36. AICTE ప్రవేశపెట్టిన 'విదేశాలలో పోటీలలో పాల్గొనడానికి విద్యార్థులకు మద్దతు' (SSPCA) పథకం యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటి?
A. దేశీయ పోటీలను ప్రోత్సహించడం
B. సాంకేతిక విద్యలో భారతీయ విద్యార్థుల ప్రపంచ పోటీతత్వాన్ని పెంపొందించడం
C. స్థానిక కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించడం
D. సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలను ప్రోత్సహించడం

37.వరల్డ్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ (WSDS) సమ్మిట్, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఏ సంస్థ ఏటా నిర్వహించబడుతుంది?
A. శక్తి మరియు వనరుల సంస్థ
B. ప్రపంచ బ్యాంకు
C. ఎన్విరాన్‌మెంటల్ అసెస్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్
D. పర్యావరణ విద్యా కేంద్రం

38.ఇటీవల, ఏ నగరం లింగమార్పిడి సమాజానికి ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రకటించింది?
A. లక్నో B. ఇండోర్
C. ఢిల్లీ D. జైపూర్

39.ఇటీవల మరణించిన ఫరూక్ నజ్కీ ఏ వృత్తితో సంబంధం కలిగి ఉన్నారు?
A. కవి B. రెజ్లర్
C. శాస్త్రవేత్త
D. రాజకీయ నాయకుడు

40.కిల్కారి కార్యక్రమం, మొబైల్ హెల్త్ (m-హెల్త్) చొరవ, ఇటీవల ఏ రాష్ట్రాల్లో ప్రారంభించబడింది?
A. ఉత్తర ప్రదేశ్ , మధ్యప్రదేశ్
B. బీహార్ , జార్కండ్
C. గుజరాత్ , మహారాష్ట్ర
D. రాజస్థాన్ , కర్ణాటక

41. జిర్కాన్ క్షిపణి, సూపర్‌సోనిక్ బాలిస్టిక్ క్షిపణి, ఇటీవల ఏ దేశం ప్రయోగించింది?
A. రష్యా B. ఇజ్రాయెల్
C. ఉక్రెయిన్ D. చైనా

42.స్టెనెర్నెమా ఆడమ్సి, ఇటీవల వార్తల్లో కనిపించింది, కింది వాటిలో దేనికి చెందినది?
A. సీతాకోకచిలుక B. స్పైడర్
C. చేప D. నెమటోడ్

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 1)A | 2)B | 3)A | 4)B | 5)C |
| 6)C | 7)A | 8)B | 9)A | 10)C |
| 11)A | 12)C | 13)A | 14)B | 15)A |
| 16)A | 17)B | 18)A | 19)C | 20)A |
| 21)B | 22)A | 23)C | 24)C | 25)C |
| 26)A | 27)D | 28)A | 29)B | 30)C |
| 31)A | 32)B | 33)B | 34)C | 35)C |
| 36)B | 37)A | 38)C | | |
| 39)A, | 40)C | 41)A | | |
| 42)D | | | | |



Dr. P. Harish, Director
Perfect Academy,
Hyderabad

డియస్సీ టెట్ ప్రత్యేకం

# జాగ్రఫీ



- భూభ్రమణం : భూమి తన చుట్టూ తాను తిరగటంను భూభ్రమణంగా పిలుస్తాం.
- భూమి పశ్చిమం నుండి తూర్పు వైపునకు భ్రమణం చేస్తుంది.
- భూమి 23 $1/2^0$ కోణంతో తూర్పు వైపునకు వాలి ఉంది.
- భూభ్రమణ వేగం : 1610 కి.మీ./గంట.
- భూమి అక్షం, కక్ష్యా తలానికి 66 $1/2^0$ వ్యత్యాసం కలదు.
- భూకక్ష్యా పొడవు 965 మి.కి.మీ.

**భూభ్రమణం - మార్పులు**

- పగలు-రాత్రులు
- సముద్ర ప్రవాహాలు (సీ కరంట్స్)
- ప్రపంచ పవనాలు (వరల్డ్ విండ్స్)
- పోటు-పాటు (టైడ్స్)
- భూభ్రమణానికి పట్టే సమయం 1 రోజు / 24 గం. /23గం.56ని.4.09 సె.


**భూపరిభ్రమణం :**

- భూమి తనచుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడంను భూపరిభ్రమణం అంటారు.
- భూమి సూర్యుని చుట్టూ నిర్ణీత మార్గాన్ని కక్ష్యా (ఆర్బిట్) అంటారు.
- ఈ కక్ష్యా (పొడిగించబడిన) దీర్ఘవృత్తాకారంలో కలదు.
- భూపరిభ్రమణ వేగం (ఎర్త్ రివల్యూషన్ స్పీడ్) 1,07,210 (లేక) 1,07,208 కి./గం
- భూపరిభ్రమణానికి పట్టే సమయం 1సం./365 రోజుల 6గం. / 365 రోజుల 5 గం.

**ఏర్పడే మార్పులు :**

(1) పగలు, రాత్రులలో తేడాలు
(2) విషవత్తులు (ఈక్వినార్స్)
(3) ఆయనాంతాలు (4) అపహేళి, పరిహేళి
(5) గ్రహణాలు (ఎక్లిప్స్)
(6) ఋతువులు (సీజన్స్)

- భూమధ్యరేఖపై (ఈక్వేటర్) సూర్యుని కిరణాలు నిట్టనిలువుగా/లంబంగా ప్రసరించడాన్ని విషవత్తులు గా పిలుస్తాం. (మార్చి 21, సెప్టెంబరు 23)
- విషవత్తులు అనగా ప్రపంచమంతటా పగలు, రాత్రి సమానంగా ఉండే రోజులు.
- భూమి, సూర్యునికి దగ్గరగా వచ్చే స్థితిని పరిహేళి




(జనవరి 3) (147 మి.కి.మీ.) అంటారు.

- భూమి సూర్యునికి దూరంగా వెళ్ళే స్థితిని అపహేళి (జులై 4 - 152 మి.కి.మీ.) అంటారు.
- కర్కట రేఖపై (ట్రాపిక్ ఆఫ్ కాన్సర్) సూర్యుని కిరణాలు లంబంగా ప్రసరించే రోజు జూన్ 21.
- మకరరేఖపై (ట్రాపిక్ ఆఫ్ కాప్రియన్) సూర్యుని కిరణాలు లంబంగా ప్రసరించే రోజు డిసెంబరు 22.
- ఉత్తరార్ధగోళంలో పొడవైన (అత్యధిక) పగటికాలం ఉండే రోజు జూన్ 21.
- దక్షిణార్ధగోళంలో పొడవైన (అత్యధిక) పగటికాలం ఉండే రోజు డిసెంబరు 22.

**పొలారిటీ ఆఫ్ ఆక్సిస్ (అక్ష ధృవత్వం) :**

- భూమి ఉత్తరధృవం ఎల్లప్పుడూ ధృవనక్షత్రాన్ని సూచిస్తూ పరిభ్రమణం చేస్తుంది. ఇలా చేయడంను అక్ష ధృవత్వం అంటారు.
- ప్రకాశవృత్తం : సూర్యుని కిరణాల చేత ప్రకాశింపబడే అర్ధవృత్తంను ప్రకాశ వృత్తంగా పిలుస్తారు.
- వెలుతురు భాగాన్ని, చీకటి భాగాన్ని వేరుచేసే వృత్తంను మహావృత్తం గా పిలుస్తాం.
- **ఆయనాంతములు** : కర్కటరేఖ, మకరరేఖలను 'అయనాంతములు' అంటారు.
- సూర్యుడు ఉత్తరార్ధగోళంలోకి ప్రవేశించే రోజు మార్చి 21.
- ఉత్తరధృవంపై సూర్యుడు ప్రకాశించే రోజు మార్చి 21.
- ఉత్తరాయణం ప్రారంభమయ్యే రోజు డిసెంబరు 22.
- సూర్యుడు దక్షిణార్ధగోళంలోకి ప్రవేశించే రోజు సెప్టెంబరు 23
- దక్షిణధృవంపై సూర్యుడు ప్రకాశించే రోజు సెప్టెంబరు 23
- దక్షిణాయనం ప్రారంభమయ్యే రోజు జూన్ 21.

**తోకచుక్కలు (కామెట్స్) :**

**ఇందులో 2 భాగాలు కలవు.**

1. తల : మంచు చేత కప్పబడి గట్టి కణాల చేత ఏర్పడుతుంది.
2. తోక : వాయువులతో ఏర్పడుతుంది.

- ప్రసిద్ధి చెందిన తోకచుక్క - హేలీ
- హేలీ తోకచుక్క 76 సం.లకి ఒకసారి కనిపిస్తుంది.
- ఈ తోకచుక్క చివరిసారిగా 1986లో భూమికి దగ్గరగా వచ్చింది. మరలా తిరిగి 2061లో కనిపిస్తుంది.

**ఉల్కలు** : సూర్యుని చుట్టూ తిరిగే చిన్న చిన్న రాళ్ళను ఉల్కలు అంటారు. కొన్ని ఉల్కలు భూమి వైపుకి వస్తూ వాతావరణంలోని గాలి ఘర్షణ కారణంగా మండిపోతాయి. కొన్ని ఉల్కలు సగం కాలిపోయి, భూమిపైన పడినపుడు పెద్ద పెద్ద గుంతలను ఏర్పరుస్తాయి. వీటినే ఉల్కాపాతం అంటారు. కాని ఇవి సాధారణంగా గాలిలో ఉన్నపుడే మాడిపోతాయి. చాలా అరుదుగా మాత్రమే భూమి ఉపరితలాన్ని తాకుతాయి.

**1. క్రింది వాటిని పరిశీలింపుము.**

ప్రతిపాదన (ఎ) - రోజులో వివిధ సమయాల్లో సూర్యుడు భూమియొక్క దిగ్మండలముపై వివిధ ఎత్తులలో ఉండడం.

కారణం (ఆర్) - భూభ్రమణం వలన భూమిపై సంభవించే ప్రక్రియ.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**2. భూభ్రమణానికి పట్టే సమయం ఎంత?**

ఎ. 24 గం.లు
బి. 23 గం.ల 56ని.ల 4.09 సె.లు
సి. 24గం. 56ని.ల 4.09 సె.లు డి. 23 గం.లు.

1. ఎ మాత్రమే 2. బి మాత్రమే
3. బి మరియు సి 4. ఎ మరియు డి

**3. క్రింది వాటిని జతపరచుము.**

1. జనవరి 03 ఎ. శరత్కాల విషవత్తు
2. జులై 04 బి. వసంతకాల విషవత్తు
3. మార్చి 21 సి. అపహేళి
4. సెప్టెంబరు 23 డి. పరిహేళి

1. 1-ఎ,2-బి,3-సి,4-డి
2. 1-బి,2-డి,3-ఎ,4-సి
3. 1-డి,2-సి,3-బి,4-ఎ
4. 1-సి,2-డి,3-బి,4-ఎ

**4. క్రింది ప్రవచనాలను సరైనవి ఎంచుకొనుము.**

ఎ. ఉత్తరాయణ కాలం డిసెంబరు 22 నుండి ప్రారంభం అవుతుంది.
బి. దక్షిణాయన కాలం జూన్ 21 నుండి ప్రారంభం అవుతుంది.
సి. ఉత్తరార్ధగోళంలో పగటి సమయం ఎక్కువగా ఉన్న రోజు జూన్ 21
డి. ఉత్తరార్ధగోళంలో రాత్రి సమయం ఎక్కువగా ఉన్న రోజు డిసెంబరు 22

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి
4. ఎ, బి, సి, డి

Answers
1.1, 2.2, 3.3, 4.4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TGPSC Group-1, 2, DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

**1. ఈ క్రింది వారిలో ఫిజీ అత్యునత పురస్కారం " కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ను అందుకున్నవారు ఎవరు ?**

1. ప్రధాని నరేంద్ర మోదీ 2. రాజనాథ్ సింగ్
3. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 4. అమిత్‌షా

**2. దేశంలోనే అతి పెద్ద బ్యాంక్ అయిన "స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా "కు ఛైర్మన్ గా ఎంపిక అయిన తెలుగు వ్యక్తి ?**

1. చల్లా శ్రీనివాసులు శెట్టి
2. చల్లా రామ్మోహన్ రెడ్డి 3. దినేష్ కుమార్
4. కొలకపూడి రామచంద్ర రావు

**3. రాజకీయ అనిశ్చితి వల్ల బంగ్లాదేశ్‌లో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వానికి ఎవరు నేతృత్వం వహించనున్నరు ?**

1. మొహమ్మద్ షహబుద్దీన్ 2. మహమ్మద్ యునస్
3. ఖలీద జియా 4. జియావుర్ రెహ్మాన్

**4. ఈ క్రింది వాటిలో సరైన అంశాలు ?**

1. సైనిక దళాల కోసం ఇండోర్ ఐఐటి పరిశోధకులు వినూత బూట్లను డిజైన్ చేశారు
2. వీటిలో ట్రీబో ఎలక్ట్రిక్ నానో జనరేటర్ పరిజ్ఞానాన్ని ఉపయోగించారు
3. ఈ బూట్లలో గ్లోబల్ పొజిషనింగ్ వ్యవస్థ ,రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేసన్ సాంకేతికతను ఉపయోగించారు
4. పైవన్నీ సరైన అంశాలు.

**5. ఇస్రో ఆగష్టు 15 న నిర్వహించనున్న "భూ పరిశీలన ఉప గ్రహం (ఈ వోఎస్ )-8 కు సంబంధించి సరైన అంశాలు ఏవి?**

1. ఈ ఉపగ్రహాన్ని స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ ఎస్ ఎల్ వీ )-డీ 3 ద్వారా నింగిలోకి పంపనున్నారు
2. ఒక మైక్రో శాటిలైట్ ను రూపొందించడం దానిలో ఇమిడిపోయే పరిశోధన పరికరాలు అభివృద్ధి చేయడం ఈవోఎస్ -8 మిషన్ ఉద్దేశం .




3. వీటి ద్వారా విపత్తులు ,పర్యావరణం ,అగ్ని పర్వతాలు పైన పర్యవేక్షణ వంటివి చేపట్టవచ్చు
4. పైవన్నీ సరైన అంశాలు.

**6. ఇటీవల ఏ రాష్ట్రం లో 'యూట్యూబ్ అకాడమీ ఏర్పాటుకు గూగుల్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది ?**

1. తెలంగాణ 2. గుజరాత్
3. ఆంధ్రప్రదేశ్ 4. కర్ణాటక

**7. జాతీయ చేనేత దినోత్సవం ఏ తేదీన నిర్వహిస్తారు ?**

1. ఆగష్టు 7 2. ఆగస్టు 9
3. ఆగష్టు 5 4. ఆగస్టు 10

**8. జాతీయ మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా రేఖా శర్మ పదవీకాలం ఏ తేదీన ముగిసింది ?**

1. 2024 ఆగష్టు 6 2. 2024 ఆగష్టు 7
3. 2024 ఆగష్టు 8 4. 2024 ఆగస్టు 10

**9. జాతీయ మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా రేఖా శర్మ ఏ తేదీన బాద్యతలు చేపట్టారు ?**

1. 2018 ఆగష్టు 7 2. 2018 ఆగష్టు 9
3. 2019 జులై 10 4. 2019 జులై 14

**10. జల్ జీవన్ మిషన్ ప్రారంభించిన 2019 ఆగస్టు నాటికి దేశ వ్యాప్తంగా ఎన్ని కోట్ల నివాసలకు మాత్రమే నల్లా కనెక్షన్లు ఉన్నాయి ?**

1. 3.23 కోట్లు 2. 23.2 కోట్లు
3. 4.23 కోట్లు 4. 7.23 కోట్లు

**11. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా ఏ తేదీన తన పదవికి రాజీనామా చేశారు ?**

1. 2024 ఆగష్టు 5 2. 2024 ఆగష్టు 3
3. 2024 ఆగష్టు 6 4. 2024 ఆగస్టు 4

**12. అమెరికాకు చెందిన మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థ నిర్వహించిన సర్వే లో ఎంత శాతం ఓట్లు తో భారత ప్రధాని మోదీ అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా ప్రపంచ వ్యాప్తంగా మొదటి స్థానంలో నిలిచారు ?**

1. 69% 2. 70%
3. 65% 4. 60%

**13. ఆసియాలోనే అతి పెద్ద పొడవైన హైపర్ లూప్ ట్యూబ్ ను ఇటీవల ఏ ఐఐటి రూపొందించినది ?**

1. ఐఐటి మద్రాస్ 2. ఐఐటి ఇండోర్
3. ఐఐటి ముంబై 4. ఐఐటి డిల్లీ

**14. బంగ్లాదేశ్ లో తాత్కాలిక ప్రభుత్వనికి నేతృత్వం వహించిన మహమ్మద్ యునస్ ఏ సంవత్సరంలో నోబెల్ శాంతి బహుమతి పొందారు ?**

1. 2009 2. 2008
3. 2006 4. 2007

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 1)3 | 2)1 | 3)2 | 4)4 | 5)4 |
| 6)3 | 7)1 | 8)1 | | |
| 9)1 | 10)1 | 11)1 | | |
| 12)1 | 13) 1 | 14)3 | | |



N.Jagadeesh,
Content Writer
V. J. Study Circle

సూర్య



# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**ఆగస్టు 12 - ఆగస్టు 18**

- ఆఫ్రికాలోని 13 దేశాల్లో ఎంపాక్స్ విస్తరిస్తున్నది. ఇందులో 96 శాతానికిపైగా కేసులు కేవలం కాంగోలోనే గుర్తించారు. కొత్తగా వెలుగులోకి వచ్చిన వేరియంట్ మరింత వ్యాప్తి చెందుతున్నది. దాంతో మరణాల రేటు సుమారు 3-4శాతం ఉంటున్నది. ఆ క్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపాక్స్‌ను హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది.
- థాయ్‌లాండ్‌లో రాజ్యాంగ న్యాయస్థానం నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏళ్ల ప్రధాని స్రెట్టా థావిసిన్‌ను తక్షణం పదవి నుంచి తొలగిస్తూ ఆదేశించింది.
- బంగ్లాదేశ్‌లో హిందువుల భద్రతకు అన్ని చర్యలూ చేపడతామని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ముఖ్య సలహాదారు మహ్మద్ యూనస్ భరోసా ఇచ్చారు.
- అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన బ్రిట్టనీ లకాయో 7.90 సెం.మీ(3.11 అంగుళాలు) నాలుకతో ప్రపంచంలోనే అతి వెడల్పైన నాలుక కలిగిన మహిళగా గిన్నిస్ రికార్డ్ సొంతం చేసుకుంది.
- థాయ్‌లాండ్ మాజీ ప్రధాని థాక్సిన్ కుమార్తె పెటోంగ్‌టార్న్ షినవత్రా ఆ దేశ నూతన ప్రధానిగా ఎన్నికయ్యారు.
- ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాకాండలో దాదాపు 650 మంది ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్య సమితి మానవ హక్కులసంఘం పేర్కొంది.
- ముంబయిపై జరిగిన ఉగ్రవాది దాడికి కీలక సూత్రధారిగా ఉన్న పాక్ జాతీయుడైన కెనడా వ్యాపారి తహవ్వుర్ హుస్సేన్ రాణా(63)ను భారత్‌కు అప్పగించవచ్చని అమెరికాలోని కాలిఫోర్నియాలోని 9వ సర్క్యూట్ అప్పీల్స్ కోర్టు తీర్పునిచ్చింది.
- యూనివర్సిటీ ఆఫ్ విస్కాన్సిన్-మాడిసన్‌కు చెందిన ఒక పరిశోధక బృందం చంద్రునిలో జరుగుతున్న మార్పులపై పరిశోధనలు చేసి నివేదికను విడుదల చేసింది. ఈ పరిశోధనా బృందం 90 మిలియన్ సంవత్సరాల పురాతనమైన రాతి నిర్మాణంపై దృష్టి సారించింది. ఇది భూమి నుంచి చంద్రుని మధ్య జరుగుతున్న మార్పులను గుర్తిస్తుంది. ఈ నివేదిక ప్రకారం చంద్రుడు భూమి నుండి సంవత్సరానికి 3.8 సెంటీమీటర్లు దూరంగా కదులుతున్నాడు.




## జాతీయ చలన చిత్ర పురస్కారాలు

- జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్రం ప్రకటించింది. ఉత్తమ చిత్రం అవార్డు మలయాళ సినిమా 'ఆట్టమ్'ను వరించగా, ఉత్తమ నటుడి పురస్కారం 'కాంతార' సినిమాకు గాను రిషబ్ శెట్టికి దక్కింది. ఉత్తమ వినోదాత్మక చిత్రంగా 'కాంతార' నిలిచింది. ఉత్తమ నటి పురస్కారానికి నిత్య మేనన్ (తిరుచిత్రంబళం), మానసి పరేఖ్ (కచ్ ఎక్స్ ప్రెస్)ను జ్యూరీ సంయుక్తంగా ఎంపిక చేసింది. ప్రాంతీయ చిత్రాల విభాగంలో ఉత్తమ తెలుగు చిత్రంగా 'కార్తికేయ 2' నిలిచింది. ఉత్తమ కన్నడ చిత్రంగా కేజీఎఫ్-2 అవార్డు దక్కించుకుంది. ఉత్తమ హిందీ చిత్రంగా 'గులెహర్' నిలిచింది. 'పొన్నియిన్ సెల్వన్-1' చిత్రానికి నాలుగు పురస్కా రాలు దక్కాయి. మలయాళ, తమిళ చిత్రాలకు ఐదు చొప్పున అవార్డులు ప్రకటించగా, కన్నడ సినిమాకు మూడు పురస్కారాలు వచ్చాయి. తెలుగుకు దక్కింది ఉత్తమ ప్రాంతీయ చిత్రం ఒక్కటే! 2022 డిసెంబర్ 31 నాటికి సెన్సార్ అయిన చిత్రాలకుగాను ఈ అవార్డులను కేంద్రం ప్రకటించింది. 2022లో దేశవ్యాప్తంగా సుమారు 28 భాషల్లో విడుదలైన 300కు పైగా చిత్రాల నుంచి అందిన నామినేషన్లను 11 మందితో కూడిన జ్యూరీ పరిశీలించి ఈ అవార్డులను ప్రకటించింది.






## జాతీయం

**ఆగస్టు 12 - ఆగస్టు 18**

- 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఎర్రకోటపై వరుసగా 11వ సారి జాతీయ జెండాను మోదీ ఎగురవేసి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత ఆ ఘనత సాధించిన తొలి ప్రధానిగా మోదీ రికార్డు నెలకొల్పారు. బంగ్లాదేశ్‌లోని హిందువులు, మైనారిటీ భద్రతలపై 140 కోట్ల మంది భారతీయులు ఆందోళనలో ఉన్నారని ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.
- ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తాత్కాలిక చీఫ్‌గా ఉన్న రాహుల్ నవీన్ పూర్తిస్థాయి డైరెక్టర్‌గా నియమితులయ్యారు.
- దేశీయంగా అభివృద్ధి చేయనున్న అత్యాధునిక 'కామికేజ్' డ్రోన్లను నేషనల్ ఏరోస్పేస్ ల్యాబోరేటరీస్ (ఎన్ఏఎల్) ఆవిష్కరించింది.
- 2036 నాటికి దేశ జనాభా 152.2 కోట్లకు చేరుకుంటుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.
- 'నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్' (ఎన్ఐఆర్ఎఫ్) తాజా ర్యాంకుల్లో ఐఐటీ-మద్రాస్ మరోమారు ప్రథమ స్థానంలో నిలిచింది.



- తిరుపతి జిల్లా శ్రీహరికోట లోని అంతరిక్ష ప్రయోగ కేంద్రం సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఆగస్టు 16 ఉదయం 9.17 గంటలకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) చేపట్టిన స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికిల్(ఎస్ఎస్ఎల్వీ) మూడో, చివరి డెవలప్‌మెంటల్ ఫ్లైట్(డీ3) ప్రయోగం విజయవంతమైంది.
- పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు-2024 పై అధ్యయనానికి సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించారు. జాయింట్ కమిటీ చైర్మన్‌గా బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ ను నియమించారు.
- ఇండియన్ కోస్ట్ గార్డ్ డైరెక్టర్ జనరల్ రాకేశ్ పాల్ చెన్నైలో గుండెపోటుతో మరణించారు.
- భారత ఆర్మీ, వాయుసేన సంయుక్తంగా ప్రపంచంలోనే మొదటి 'పోర్టబుల్ హాస్పిటల్'ను విజయవంతంగా ఒక మారుమూల ప్రాంతానికి తరలించారు. ఈ పోర్టబుల్ హాస్పిటల్‌ను తరలిం చేందుకు ఐఏఎఫ్ ఆధునాతన వ్యూహాత్మక సీ-130జే సూపర్ హెర్క్యూలస్ రవాణా విమానాన్ని వినియోగించింది.
- దేశంలో లౌకిక పౌర స్మృతి తక్షణ అవసరమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.
- జమ్ముకశ్మీర్‌లో మూడు దశల్లో (సెప్టెంబరు 18, 25, అక్టోబరు 1) హరియాణాలో అక్టోబరు 1న శాసనసభ ఎన్నికలు నిర్వహించనున్నట్టు కేంద్ర ఎన్నికల కమిషన్ వెల్లడించింది.
- శత్రు దేశాల లక్ష్యాలను విధ్వంచేసే స్వీయ విధ్వంసక డ్రోన్‌ను 'నేషనల్ ఏరోస్పేస్ ల్యాబొరేటరీస్' (ఎన్ఏఎల్) పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించింది. 30 హెచ్‌పీ సామర్థ్యం గల ఇంజిన్‌తో కూడిన ఈ డ్రోన్ వెయ్యి కి.మీ.ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగలదు.
- పార్లమెంట్‌లో ప్రజాపద్దుల సంఘాన్ని(పీఏసీ) ఏర్పాటు చేస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటన జారీ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ఈ సంఘానికి నేతృత్వం వహిస్తారు.
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)కు ఇస్రో అంతరిక్ష యాత్రను చేపట్టనుంది. ఈ యాత్ర కోసం ప్రధాన వ్యోమగామిగా భారత వైమానికదళ వింగ్ కమాండర్ కెప్టెన్ శుభాంశుశుక్లా ఎంపికయ్యారు.

## విద్య, ఉద్యోగ సమాచారం




**రైల్వేలో 4,096 అప్రెంటిస్ ఖాళీలు..**

ఢిల్లీలోని రైల్వే రిక్రూట్మెంట్ సెల్ నార్త్ రైల్వే పరిధిలోని డివిజన్, వర్క్ షాప్ యూనిట్లలో యాక్ట్ అప్రెంటిస్ శిక్షణ కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తు కోరుతోంది. ఈ నోటిఫికేషన్ ద్వారా 4,096 అప్రెంటిస్ ఖాళీలను భర్తీ చేయనున్నారు.

విద్యార్హత: టెన్త్ అర్హతతో పాటు సంబంధిత ట్రేడ్ లో ఐటీఐ ఉత్తీర్ణత కలిగి ఉండాలి.

వయో పరిమితి: 16.09.2024 నాటికి 15 ఏళ్ల నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక విధానం: టెన్త్, ఐటీఐ మార్కులు, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

దరఖాస్తు ఫీజు: అభ్యర్థులు రూ.100 .ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది.

సెప్టెంబర్ 16 దరఖాస్తులకు చివరితేది. అభ్యర్థులు పూర్తి వివరాలకు https://www.rrcnr.org వెబ్‌సైట్ చూడొచ్చు.

**ఐఐటీ-మద్రాస్‌కు మొదటి ర్యాంక్**

'నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్' (ఎన్ఐఆర్ఎఫ్) తాజా ర్యాంకుల్లో ఐఐటీ-మద్రాస్ మరో మారు మొదటి ర్యాంక్‌లో నిలిచింది. కేంద్ర విద్యాశాఖ పరిధిలోని 'ఎన్ఐఆర్ఎఫ్', దేశంలోని ఉన్నత విద్యా సంస్థల పనితీరు ఆధారంగా ఏటా వివిధ విభాగాల్లో టాప్-10 విద్యా సంస్థల పేర్లను విడుదల చేస్తున్నది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 10,885 విద్యా సంస్థల పనితీరును పరిశీలించి, 2024 ఏడాదికి ర్యాంకులను వెలువరించింది. 'ఓవరాల్', 'ఇంజినీరింగ్' రెండు విభాగాల్లోనూ వరుసగా ఆరోసారి ఐఐటీ-మద్రాస్ మొదటి ర్యాంక్‌ను కైవసం చేసుకుంది. 'ఓవరాల్' క్యాటగిరిలో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్(ఐఐఎస్‌సీ) రెండో స్థానంలో నిలిచింది.

**ఓవరాల్‌గా.. టాప్-5 ర్యాంకులు**

1. ఐఐటీ-మద్రాస్
2. ఐఐఎస్‌సీ-బెంగళూరు
3. ఐఐటీ-బాంబే
4. ఐఐటీ-ఢిల్లీ
5. ఐఐటీ-కాన్పూర్

**ఇంజినీరింగ్ టాప్-5 ర్యాంకులు**

1. ఐఐటీ-మద్రాస్
2. ఐఐటీ-ఢిల్లీ
3. ఐఐటీ-బాంబే
4. ఐఐటీ-కాన్పూర్
5. ఐఐటీ-ఖరగ్‌పూర్



**మేనేజ్‌మెంట్ టాప్-5 ర్యాంకులు**

1. ఐఐఎం-అహ్మదాబాద్
2. ఐఐఎం-బెంగళూరు
3. ఐఐఎం-కోజికోడ్
4. ఐఐఎం-ఢిల్లీ
5. ఐఐఎం-కలకత్తా

**మెడికల్ టాప్-5 ర్యాంకులు**

1. ఎయిమ్స్-ఢిల్లీ
2. పీజీఐఎంఈఆర్-చండీగఢ్
3. సీఎంసీ-వెల్లూర్
4. ఎన్ఐఎంహెచ్ఏఎన్ఎస్-బెంగళూరు
5. జేఐపీజీఎంఈఆర్ -పుదుచ్చేరి

**ఈనెల 23న TG DSC ఫలితాలు విడుదల..?**

తెలంగాణ డీఎస్సీ ప్రిలిమినరీ ఆన్సర్ కీ విడుదలైంది. అధికారిక వెబ్‌సైట్ https://tgdsc.aptonline.in/tgdsc ద్వారా పరీక్షకు హాజరైన అభ్యర్థులు కీ చెక్ చేసుకోవచ్చు. తెలంగాణ డీఎస్సీ ఫలితాలు త్వరలోనే విడుదలయ్యే అవకాశం ఉంది. ఆగస్టు 23న ఫలితాలు ప్రకటించే అవకాశం ఉంది. అనంతరం సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేయాలని భావిస్తున్నారు.

టీజీ డీఎస్సీ 2024 నోటిఫికేషన్ లో భాగంగా మొత్తం 11,062 టీచర్ల పోస్టుల భర్తీకి ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 2,79,966 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పోస్టుల వారీగా చూస్తే.. 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా.. 727 భాషా పండితులు.. 182 పీఈటీలు.. 6,508 ఎస్జీటీలు, స్పెషల్ ఎడ్యుకేషన్ 220 స్కూల్ అసిస్టెంట్లు, 796 ఎస్‌జీటీ పోస్టులు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో జులై 18వ తేదీ నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు రోజుకు రెండు విడతల్లో పరీక్షలు నిర్వహించారు. ఈ డీఎస్సీ పరీక్షలకు మొత్తం 2,79,957 దరఖాస్తు చేసుకోగా.. వీరిలో 87.61 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అంటే 2,45,263 మంది పరీక్షకు హాజరయ్యారు. అత్యధికంగా ఎస్‌జీటీ పోస్టులకు 92.10 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు.

**రిలయన్స్ స్కాలర్‌షిప్స్**

రిలయన్స్ ప్రతీ ఏటా ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్స్ అందిస్తుంది. 2024-25 ఏడాదికి గాను స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించింది. ఈ ఏడాది ప్రతిభావంతులైన 5100 మంది విద్యార్థులకు ఉపకార వేతనం అందించనున్నారు. అండర్ గ్రాడ్యుయేషన్‌తో పాటు పీజీ విద్యార్థులకు ఈ సదావకాశం కల్పించారు.

దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఈ స్కాలర్ షిప్స్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. దేశ వృద్ధిలో కీలకమైన యువతను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించే ఉద్దేశంతో రిలయన్స్ ఫౌండేషన్ 2022లో స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ ప్రోగ్రామ్‌కు ఎంపికైన డిగ్రీ చదువుకునే విద్యార్థులకు రూ. 2 లక్షలు, పీజీ చదివే విద్యార్థులకు రూ. 6 లక్షల వరకు ఉపకార వేతనాన్ని అందిస్తారు.

అర్హత, ఆసక్తి, ఉన్న అభ్యర్థులు https://scholarships.reliancefoundation.org వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. గతంలో విద్యార్థులు చూపిన అకడమిక్ ప్రతిభ ఆధారంగా ఎంపిక ఉంటుంది. దరఖాస్తుల స్వీకరణకు అక్టోబర్ 6 చివరితేదీ.